సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి

మిర్యాలగూడ టౌన్ : మహిళ విద్యావంతురాలై సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత, అదనపు జూనియర్ న్యాయమూర్తులు సుమబాల, అపూర్వ రవళి అన్నారు. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం న్యాయమూర్తులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, గేమ్స్ కార్యదర్శి వెంకన్న, న్యాయవాదులు రాంరంగారావు, రఘురామారావు, మహ్మద్ ఇక్బాల్ అహ్మద్, కళ్యాణ్‌బాబు, లింగయ్య, పాల్గొన్నారు.

సెయింట్ జాన్స్ స్కూల్‌లో..

పట్టణంలోని సెయింట్ జాన్స్ స్కూల్‌లో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం మహిళలు, విద్యార్థినీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, టీచర్లు భవాని, పరమేశ్వరీ, నాగలక్ష్మి, పద్మ, సుజాత, నిర్మల, ఫర్వీన్, రమ్య, కావ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య స్కూల్‌లో..

మిర్యాలగూడ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో మహిళా టీచర్లను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. 07డివికె602 చింతపల్లిలోకేక్ కట్‌చేస్తున్న మహిళలు

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

వేములపల్లి : మహిళలు అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగులను, సిబ్బందిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు మగవారితో సమానంగా నేటి సమాజంలో రాణిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ గోవర్ధని, ఎంపీటీసీ చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : మాట్లాడుతున్న న్యాయమూర్తి స్వర్ణలత

పెద్దవూర : ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారని ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. గురువారం మండలంలోని పర్వేదుల ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకాయమ్మ, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యమ్మ, రజిత, జ్యోతి, పాల్గొన్నారు.

మహిళా టీచర్లకు సన్మానం

మండలంలోని చలకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాళ్లను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం ఝాన్సీలక్ష్మి, ఉపాధ్యాయులు జార్జ్, సైదానాయక్, రేణుక, జెస్సీకా, ఉమామహేశ్వరి, శ్యాంబాబు, నారాయణరెడ్డి, షాబుద్దీన్, సహదేవి, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర : చలకుర్తిలో టీచర్లను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చింతపల్లి : చింతపల్లి మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో గురువారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి సెక్టార్ పరిధిలోని చింతకుంట్ల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు బి.రామలింగయ్య, విజయప్రిస్కిల్లా, ఉపాధ్యాయులు బి.వెంకటయ్య, కె.లక్ష్మణ్, కె.శ్రీరాములు, సునీత, వకలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్స్ బుచ్చమ్మ, భారతమ్మ, హెల్పర్స్ లాలమ్మ, ప్రమీల పాల్గొన్నారు.

కవితల పూదోట.. ఓరువాల సరిత

- రచనలతో మహిళా అభ్యున్నతికి కృషి
- చిన్ననాటి నుంచే రచనలపై ఆసక్తి
- పలు అవార్డులు, ప్రశంసలు అందుకున్న కవయిత్రి

రేపటికి ముందడుగు

హాలియా : హాలియా పట్టణానికి చెందిన ఇబ్రహీంపేట ప్రాథమిక పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఓరువాల సరిత ఆది నుంచి సమాజంలో స్త్రీలకు జరుగుతున్న అన్యాయాలను తన కవితల ద్వారా ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్నారు. 'పరువు' 'మహిళల కోరిక' 'నా నీ నేత్రాల్లోంచి' 'సరిత్సాగరం' వంటి ఎన్నో కవితలు రాశారు. మండలంలోని హలియా గ్రామానికి చెందిన ఓరువాల నారాయణచారి, భిక్షమ్మ దంపతుల కుమార్తె ఓరువాల సరితోష్, మధ్యతరగతి కుటుంబ అయినప్పటికీ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదివే అవకాశం దక్కింది. 2006 డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పీఏపల్లి మండలంలోని ఎస్సీ కాలనీ అజ్మాపురంలో ఉద్యోగం వచ్చింది. ఆ తరువాత నరేష్‌తో వివాహమయ్యాక డీఈడీ, బీఎస్సీ, ఎంఏ, పీజీడీసీఏ (కంప్యూటర్) పూర్తి చేశారు.

కవితలకు ప్రేరణ..

ఓరువాల సరిత బాల్యం నుంచి చదువుల్లో ఆటపాటల్లో ముందుండేవారు. అదే విధంగా పాఠశాల స్థాయి నుంచి కవితలు చదవడం, రాయడం అలవాటు చేసుకుంది. దీంతో సమాజంలో జరిగే అన్యాయాలు, సామాజిక పరిస్థితులు తాను కవితలు రాసేలా చేశాయని ఆమె పేర్కొంటున్నారు. భర్త నరేష్ తనను ఎంతగానో ప్రోత్సహించే వారన్నారు.

ప్రశంసలు.. సన్మానాలు

ఓరువాల సరితనరేష్ ఇప్పటి వరకు అనేక కార్యక్రమాల్లో పాల్గొని తన కవితలను వినిపించారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో పాల్గొని పలువురి అధికారుల చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్నారు. 'అక్షరాలతోవ' ఖమ్మం జిల్లా వారు నిర్వహించిన కవి సమ్మేళనంలో కార్యక్రమంలో ఆమె పాల్గొని తన కవితలను వినిపించి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పురస్కారాలు అందుకున్నారు. యాదాద్రి కవి సమ్మేళనంలో సహస్ర కవిమిత్ర బిరుదును పొందారు. అదే విధంగా నల్లగొండలో నిర్వహించిన కవి సమ్మేళనంలో సావిత్రీబాయి పూలే నల్లగొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సేవా పురస్కారం అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకొని విశ్వకర్మ సేవా సమితీ ఆధ్వర్యంలో నల్లగొండలో గతంలో నిర్వహించిన కార్యక్రమంలో సాహితీ రంగంలో విశేష కృషి చేసినందుకుగాను ఓరువాల సరితకు సాహితీ సేవా పురస్కారం అవార్డు అందుకుంది. ఇప్పటి వరకు 500పైగా కవితలు, మినీ కవితలు, బాలగేయాలు, జోల పాటలు, సమీక్షలు, వ్యాసాలు రాశారు. ఒక వైపు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు బాధ్యతలు నిర్వహిస్తూనే భర్త నరేష్ ప్రోత్సాహంతో మరో వైపు కవితలు రాస్తూ ముందుకు సాగుతున్నారు.



ఉత్తమ సాహితీ సేవా అవార్డు అందుకుంటున్న కవయిత్రి సరిత (ఫైల్)

క్లుప్తంగా

దరఖాసు గడువు పొడిగింపు

నల్లగొండ: గ్రూప్–1 పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు దరఖాస్తు గడువును ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు నల్లగొండ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు నేరుగా నల్లగొండలోని ఎన్జీ కాలేజీ వెనుక భాగంలో ఉన్న తమ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని, పూర్తి వివరాలకు ఫోన్ : 08682–220007 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

కొనసాగుతున్న వైద్యశిబిరం

అడవిదేవులపల్లి : మండలంలోని కొత్తనందికొండ గ్రామంలో రెండో రోజు గురువారం కూడా వైద్యశిబిరం కొనసాగింది. ఈ వైద్య శిబిరంలో 26మందికి పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి జ్వరం వస్తున్నట్లు గుర్తించారు. అదే విధంగా 8 మందికి రక్త నమునాలను సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పౌష్టికాహారంతో పాటు వేడి చేసిన నీటిని వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్ ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, వైద్యసిబ్బంది బేబి పాల్గొన్నారు.

చేనేత రంగ సమస్యలు పరిష్కరించాలి



చేనేత మంత్రి తుమ్మలకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రావిరాల శ్రీలత

నిడమనూరు : చేనేత రంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రావిరాల శ్రీలత కోరారు. గురువారం ఆమె మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సమస్యలను వివరించారు. ఆమె వెంట చేనేత ఐక్య వేదిక నాయకులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మిర్యాలగూడ టౌన్ : జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొననున్న విద్యార్థిని రాగం భవ్యశ్రీకి గురువారం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కంచి సత్యనారాయణ ఆధ్వర్యంలో రూ.10వేలను ఆర్థిక సాయంగా అందించారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, మోహన్, బీఎం నాయుడు, బాబురావు, వేణు, శేఖర్, సత్యం, మేకల శ్రీనివాస్, కుప్పాల సుబ్బారావు ,ఇన్‌చార్జ్ హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు కవిత, గీత, తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

పెద్దవూర : మండలంలోని వెల్మగూడెం గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైంది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కట్టెబోయిన వెంకటయ్య రూ.80వేలతో గడ్డిని కొనుగోలు చేసి ఇంటికి తీసుకువచ్చి వాముగా వేశాడు. గురువారం మధ్యాహ్న సమయంలో ప్రమాదవశాత్తు గడ్డివాముకు నిప్పంటుకుని ఒక్కసారిగా మంటలు లేచాయి. దీంతో చుట్టు పక్కల వారు గమనించి ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేశారు. హాలియా నుంచి ఫైర్ ఇంజిన్ వచ్చే సమయానికి గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. దీంతో బాధిత రైతు లబోదిబోమంటున్నాడు.

మాధవరెడ్డికి నివాళి

మిర్యాలగూడ టౌన్ : స్థానిక పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 25వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాధవరెడ్డి ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు నసిరుద్దీన్‌బాబా, కాశయ్య, శ్రీనివాస్, సైదులు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలన్నీ అందజేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన 245మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. కల్యాణలక్ష్మి పథకం ద్వారా పేదింటి ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, ఎంపీపీలు నల్లగాసు జాన్‌యాదవ్, పార్వతి, భవాని, జెడ్పీటీసీ బుజ్జి, నాయకులు సిరాజ్‌ఖాన్, పున్న వెంకటేశ్వర్లు, కాసర్ల వెంకటేశ్వర్లు, కిన్నెర హరికృష్ణ, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులున్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక చర్యలను తీసుకోనున్నట్లు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. గురువారం అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. పలు సమస్యలను కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, చల్లా నాగమ్మలు మున్సిపల్ సమావేశం దృష్టికి తీసుకవచ్చారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రతి వార్డులో వేసవిలో నీటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నీటి కొరత రాకుండా ఉండేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేందుకు ట్రాక్టర్లు ఏర్పాటు చేయడంతో పాటు మున్సిపాలిటీలో లిఫ్ట్‌ను ఏర్పాటు చేసేందుకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సమావేశంలో మున్సిపల్ డీఈ, ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్లు తిరునగర్ నాగలక్ష్మిభార్గవ్, జావీద్, ఉదయ్‌భాస్కర్, అమృతం దుర్గాసత్యం, జయలక్ష్మి, సాదేఖాబేగంలతో పాటు పలువురు కౌన్సిలర్లు, అధికారులు తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ భార్గవ్

మహిళా సాధికారితకు భంగం కలుగుతోంది



సమాజంలో ఇంకా బాలికలు, మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, నైతికంగా నష్టపోతూనే ఉన్నారు. అనేక రకాలుగా బాధపడుతూ అసమానతలకు గురవుతున్నారు. దీనివల్ల మహిళా సాధికారితకు భంగం కలుగుతోంది. వీటికి అడ్డుకట్టు వేసిన రోజునే ప్రగతి దినోత్సవాలను జరుపుకోగలుగుతాం. అన్ని రంగాల్లో మహిళల అభ్యున్నతి జరగాలి. స్త్రీ, పురుషులు కలిసి కూర్చొని సాధించిన విజయాలు, సాధించాల్సిన ముచ్చట్లు చర్చించుకున్న రోజే నిజమైన ఉత్సవం.

– ఉప్పల పద్మ, ఉపాధ్యాయురాలు, మిర్యాలగూడ

మహిళల అభ్యున్నతికి చదువే ఆయుధం



మహిళలు అభివృద్ధి చెందాలంటే ముందు కావాల్సింది చదువు. ప్రతి మహిళా చదువుకుని, మంచి ఉద్యోగం సాధించడం వల్ల వారి కాళ్లపై వారు నిలబడతారు. మహిళలు ఆత్మ గౌరవం, స్వశక్తితో వారి ఆర్థిక అవసరాలను వారే తీర్చుకోగలిగితే స్త్రీ శక్తి ఏమిటో ప్రపంచానికి తెలుస్తుంది. రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను చేరుకుని పురుషులకు తామేమీ తీసిపోమని చాటి చెప్పాలి. ప్రస్తుతం ఎక్కడ చూసినా స్త్రీలపై అత్యాచారాలు, అఘాత్యాలు జరుగుతున్నాయి. వీటిని నియంత్రించినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం.

– మమత, ఐసీడీఎస్ సీడీపీఓ, మిర్యాలగూడ

ఆకాశంలో సగభాగం మహిళ



ఆకాశంలో సగ భాగం మహిళ. స్త్రీ లేనిదే సృష్టికి మనుగడలేదు. అన్నింటా తానై కుటుంబ సంక్షేమానికి, సమాజాభివృద్ధికి తనవంతుగా తోడ్పడుతుంది. మొదట ఓటు హక్కు కోసం, ఆ తరువాత ఉద్యోగాల కోసం, నేడు కుటుంబం కోసం కృషి చేస్తోంది. నేడు సమాజంలో అనేక ఆటు పోట్లు తట్టుకొని నిలబడి నేటి మహిళ అబల కాదు, సబల అని నిరూపిస్తోంది. స్త్రీ తల్లిగా, అక్కగా, చెల్లిగా, భార్యగా ఇలా అనేక రకాల పాత్రను పోషిస్తూ సమయంతో పరుగులు తీస్తోంది.

– మాధవరం జ్యోతి, న్యాయవాది, మిర్యాలగూడ

చేనేత వస్త్రాలను ఆదరించాలి



చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ : సమాజంలో ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి ఆదరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సమ్మిడి వీరారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో కళాభారతి చేనేత హస్తకళా మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చేనేత కార్మికులు ఎంతో శ్రమతో వస్త్రాలను మన్నికగా తయారు చేసి ప్రజలకు తక్కువ ధరకు అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ఆదరించి చేనేత కార్మికులకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శేఖర్‌రెడ్డి, నాయకులు జానకిరాంరెడ్డి, కళాభారతి అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి కిశోర్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ పౌరుల కర్తవ్యం

మిర్యాలగూడ : ప్రజాస్వామ్య పరిరక్షణ పౌరుల ప్రథమ కర్తవ్యమని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య అన్నారు. గురువారం పట్టణంలోని కరీం ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్.రెడ్డి, జబ్బార్, ఖాదర్, యూసుఫ్ జిలాని, రామయ్య, సమీఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పకడ్బందీగా చేపట్టాలి

చింతపల్లి : ఉపాధి హామీ పనులు పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఓ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని జరిగిన రూ.2.63 కోట్ల పనులకు సంబంధించి సామాజిక తనిఖీ జరిగినట్లు తెలిపారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల పర్యవేక్షణలో పనులు జరిగినట్లు తెలిపారు. ఉపాధి కూలీలకు పనులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క ఇంద కంపచెట్లు తొలగించడం, రాళ్ల ఏరడం, ఊట కట్టలు వేయడం తదితర పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే సామాజిక తనిఖీ తూతూ మంత్రంగా సాగిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. సామాజికి తనిఖీకి అధికారులు వచ్చామా.. వెళ్లామా అన్నట్లుగా సాగిందని పలువురు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ అడిషనల్ పీడీ నవీన్‌కుమార్, ఏపీడీ రవీందర్, అంబుడ్స్‌మన్ మహమ్మద్ గౌరి, విజిలెన్స్ అధికారులు ఫయాజ్, తుల్సానాయక్, ఎంపీడీఓ సుజాత, ఏపీఓ శౌరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిల : ఉపాధి హామీ తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

గురుకుల డిగ్రీ కళాశాలలో రక్తదానం

నాగార్జునసాగర్ : మహాత్మాజ్యోతిరావు పూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడినతగతుల గురుకుల డిగ్రీకళాశాలలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 22మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రికళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రాచారి, జూనియర్‌కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్, ఏటీపీలు శ్రీకాంత్, రమేశ్, అధ్యపకులు యాదగిరి, జానయ్య, సైదులు, శివయ్య, పాపన్న, సురేందర్, మహేశ్, చంద్రశేఖర్, సత్యనారాయణ, చైతన్య, జ్ఞానప్రసన్నసామాజిక ఉద్యమకారుడు గోరంట్ల శివరాంప్రసాద్, కమలానెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ భానుప్రసాద్ జయంత్, వీరబాబు, రాజు, దుర్గయ్య, సరిత, లీనప్రియ, మధు పాల్గొన్నారు.

సాగునీరు విడుదల చేయాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : వారం రోజుల పాటు సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని కోరుతూ గురువారం హైదరాబాద్‌లో నీటిపారుదల, ఆయకట్టు అభివద్ధి శాఖ జాయింట్ సెక్రటరీ భీమ్ ప్రసాద్‌కు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజులు లింగంగౌడ్ వినతిపత్రం అందజేశారు. సాగర్ ఎడమ కాలువ పరిధిలో ప్రధానంగా నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలో సుమారు 30శాతం మేరకు వరి నాట్లు వేశారని, నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఒక వైపు తాగునీరు, మరో వైపు సాగునీరు లేక అల్లాడిపోతున్నారని పేర్కొన్నారు. తక్షణమే వారం రోజుల పాటు నీటిని విడుదల చేసి సాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ మమత

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించాలని ఐసీడీఎస్ సీడీపీఓ మమత, నల్లగొండ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ సతీశ్ అన్నారు. గురువారం స్థానిక శ్రీసత్యసాయి సేవా సంస్థ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన వార్షిక కుటుంబ సర్వే, అంతకు ముందు రికార్డుల్లో సర్వేలను నిర్వహించినప్పుడు ఆన్‌లైన్‌లో ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌లో డేటాను పొందుపరచాలన్నారు. గ్రోత్ మానిటరింగ్, పిల్లల బరువు, ఎత్తు, లోప పోషణ, తీవ్ర లోప పోషణ వంటి పిల్లలను ప్రత్యేకంగా గుర్తించాలన్నారు. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రాలకు డిజిటల్ వేయింగ్ పరికరాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. అదే విధంగా యాప్‌లో అభ్యాసన పర్యవేక్షణ గురించి వివరించినట్లు తెలిపారు. ఎన్‌హెచ్‌టీఎస్ కుటుంబ సర్వే, యాప్, పోషణ్ ట్రాక్టర్ యాప్‌లకు సంబంధించిన సందేహాలను ఈ సమావేశంలో నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సూపర్‌వైజర్లు రేవతి, మాధవి, నజీయాబేగం, పద్మ, రాధిక. లీలాకుమారీ, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ కవితతో పాటు అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.



మాట తప్పడం కాంగ్రెస్‌కు అలవాటు

హాలియా : ఎన్నికల్లో గెలుపు కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే మాట తప్పడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని నాగార్జున సాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, మాజీ ట్రికార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యేతో పాటు పార్టీ శ్రేణులు గురువారం హాలియా పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ మార్కెట్ చైర్మన్లు వెంకటేశ్వర్లు, జానయ్య, వివిధ మండలాల అధ్యక్షులు వెంకటేశ్వరు నాగయ్య, రవినాయక్, సత్యపాల్, ఉద్యమ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, నాయకులు సుధాకర్, బిక్షానాయక్, సురభి రాంబాబు, శ్రీను, శ్రీనివాస్, సైదాచారి, శ్రీకర్‌నాయక్ పాల్గొన్నారు.



దేవరకొండ : ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే, నాయకులు

ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్

దేవరకొండ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు వసూలు చేయడాన్ని నిరసిస్తూ గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలుగూరి వల్లపురెడ్డి, చింతపల్లి సుభాష్, శ్రీనివాస్‌గౌడ్, ముక్కమళ్ల బాలయ్య, పరమేష్, వేముల రాజు, కృష్ణ, మోహనకృష్ణ పాల్గొన్నారు.

భవిత కేంద్రం పరిశీలన

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న భవిత (ఐఈఆర్‌సీ) కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారి జిల్లా సహిత, విద్య సమన్వయ కర్త వంగూరి వీరయ్యలు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల విద్యా కార్యక్రమాలను వారు పరిశీలించడంతో పాటు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని 6 నుంచి 18 సంవత్సరాల దివ్యాంగులు భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారి వెంట ప్రత్యేక ఉపాధ్యాయులు జిలకర భాస్కర్, సూరేపల్లి త్రివేణి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీను, ఆయా మంగమ్మ పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

నిడమనూరు: ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమని, విధుల్లో తన ధర్మాన్ని నిర్వర్తించడం ముఖ్యమని ఎంపీపీ బొల్లం జయమ్మ, జెడ్పీటీసీ నందికొండ రాజేశ్వరిమట్టారెడ్డిలు అన్నారు. నిడమనూరు ఎంపీడీఓగా పని చేసి బదిలీపై వెళ్తున్న ప్రమోద్ కుమార్‌కు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు శాలువాలు కప్పి ప్రమోద్ కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గుర్రం వెంకటేశ్వర్, సూపరింటెండెంట్ రమేష్, రామలింగయ్య, బొల్లం రవి, అంకతి సత్యం, శివమారయ్య, కొండా శ్రీనివాసరెడ్డి, డేవిడ్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

చందంపేట : మండలంలోని గుంటిపల్లి గేటు వద్ద బొల్లరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 25క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గురువారం తెల్లవారుజామున పట్టుకున్నట్లు డీటీసీఎస్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గుంటిపల్లి నుంచి డిండి వైపుకు వెళ్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

